శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వార్త



## చేయి తడిపితే దొంగ సరుకైనా రైట్‌రైట్





**కలిగిరి, శెప్టెంబర్30, ప్రభాతవార్త :** లంచం ఇస్తే దొంగ సరుకైనా రైట్‌రైట్ అంటున్నారు.వ్యవసాయ మార్కెట్‌శాఖ శిబ్బంది. డబ్బులియ్యందే అన్ని రికార్డులున్నా మీ వాహనంమమ్మల్ని దాటి కదలదంతే! ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని సవాల్ విసురుతున్నారు.వ్యవసాయ మార్కెట్ సిబ్బంది. వీరాల్లోకి వెళ్తే కలిగిరి మండల తాసిల్దారు కార్యాలయం సెంటర్లో మూడు కూడళ్ల రోడ్డులో ప్రభుత్వం వ్యవసాయ మారెట్ చెక్‌పోష్టునుఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ కొందరు సిబ్బందికి డ్యూటీలు వేయడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ రహదారి వెంట అక్రమంగా ఎవరైనా వాహనాల్లో రికార్డులు లేకుండా ఏదైనా దొంగ లోళ్లగానీ,వస్తువు తీసుకెళ్తున్నట్లు గుర్తిస్తే అలాంటి వాహనాలను ఆపి రికార్డులను తనిఖీలు చేయాలి అనుమానంఉంటే పై అధికారులకు ఫోన్‌చేసి, లేదాపోలీసులకు పిర్యాదుచేసి వాహనాలను తనిఖీలు నిర్వహించాలి. దొంగ సరుకు బళ్లైతై సంభందిత పోలీస్ స్టేషన్లో అప్పగించాలి. కానీ ఇక్కడ పనిచేసే శిబ్బంది వచ్చిన వాహనాలను తనిఖీలు చేయడం మాని చేతులు చాపడం అలవాటుగా చేసుకున్నారు. నిజానికి అన్నిరికార్డులు సరిగా ఉన్నా, ఎవరైనా సొంతానికి వాహనాల్లో దాన్య తీసుకెళ్తున్నా వీరికి పనిలేదు. చేయి తడపాల్సిందే. వాహనాన్ని వదలాల్సిందే. దీన్ని లంచమనుకోండి. దౌర్జన్యమనుకోండీ, ఐడోంట్‌కేర్! అంటున్నారు. ఇక్కడ పనిచేసే శిబ్బంది. పాపం ఇక్కడనుండి ప్రతిరోజూ జీవాలు ఇతర ప్రాంతాలకు వాహనాల్లో తీసుకెళ్లే వారు పండించుకున్న దాన్యం తీసుకెళ్లే వారు వీరి జలగ పీలుడుకు ఉక్కిరి బిక్కిరౌతున్నారు. ఎన్నివాహనాలు వెళ్తున్నాయో ఆపిన వాహనాలను సైతం రికార్డులకు ఎక్కించకుండానే చేయి తడిపితే వదిలేస్తున్నారంటే ఇలాంటివాళ్లా దొంగలును పట్టుకునేది అంటూ అక్కడ ఉన్న వారుసైతం ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఉన్నతాదికారులైనా ఇలాంటివి గమనిస్తారోలేదో???

## మేయర్ ను కలిసిన సెక్రటరీ



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 30 ,ప్రభాతవార్త:** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీగా శ్రీ లక్ష్మి భాధ్యతలు స్వీకరించారు.సోమవారం ఉదయం ఈ మేరకు ఆమె కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ ఛాంబర్ నందు మేయర్ స్రవంతి జయవర్ధన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోనిపార్క్ సెంటర్ వద్ద మెప్మా అర్బన్ మార్కెట్‌ను బుచ్చి నగర పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ప్రారంబించారు. స్టాల్స్ సందర్శించిన తరువాత ఉత్పత్తులు అన్ని బాగున్నాయని ప్రశంసించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పొదుపు ద్వారా లోన్లు పొంది తద్వారా తయారు చేసిన ఉత్పత్తులను ఇలా ఎగ్జిబిషన్ పెట్టి అందరికి అందుబాటులోకి తీసుకొని రావడం అభినందనీయమని ప్రశంసించారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో పొదుపు మహిళలకు పూర్తి స్థాయిలో సహాయసహకారాలు అందించనున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మెప్మా సిఎం వి.అంకయ్య మాట్లాడుతు మెప్మాద్వారా పొదుపు మహిళలు తయారు చేస్తున్నటువంటి వస్తువులను దేశ విదేశాల్లో అమ్ముడు పోయే విధంగా వాటికి బ్రాండింగ్ లైసెన్స్‌లు ఇప్పించి డిజిటల్ మార్కెట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉంచి అందరికి అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాకి. కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఒ నర్మదా,తెలుగుదేశం నాయకులు తాళ్ళ నరసింహస్వామి,కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ పాల్గోన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి శరన్నవరాత్రి గోడ, కరపత్రాలు ఆవిష్కరణ



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి సన్నిధిలో అక్టోబర్ 3 నుండి 12 వ తేది వరకు శరన్నవ రాత్రి మహోత్సవాల గోడపత్రికను ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి, అర్చకులు విడుదల చేశారు.శరన్నవరాత్రికి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చే స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని కోరారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబర్ 30 ప్రభాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి సోమవారం సాయంత్రానికి 6900క్యూసెక్కుల వంతున వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో 53.961 టిఎంసిలకు నీటిమట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు ఎన్ఎఫ్‌సి కెనాల్‌కు 540క్యూసెక్కులు, పెన్నా డెల్టాకు వెయ్యి క్యూసెక్కులు, కండలేరు వరదకాలువకు 10వేల క్యూసెక్కుల వంతున దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 97.081మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## అర్జీలు పునరావృతం పై ప్రత్యేక దృష్టి

### 251 అర్జీలు రీ ఓపెన్ కేసులు
### ప్రజల నుండి వివిధ సమస్యలపై 330 అర్జీలు
### కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై జిల్లా అధికారులతో సమీక్ష చేసారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ సమీక్ష చేస్తూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 251 అర్జీలు రీ ఓపెన్ అయ్యాయన్నారు. ప్రధానంగా రెవెన్యూ పోలీస్, పంచాయితీ రాజ్, సర్వే శాఖల్లో అర్జీలు రీ ఓపెన్ అవుతున్నాయన్నారు. రీ ఓపెన్ కేసులు తగ్గించేందుకు అధికారులు ప్రయత్నం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందకపోతే అర్జీలు పునరావృత మవుతాయని, అందువల్ల అర్జీదారులతో మాట్లాడి సమస్య ఎందుకు పరిష్కారం కాదో వివరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు సానుకూలంగా పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్జీలు సరి అయిన కారణాలు లేకుండా తిరస్కరించ వద్దని ఆయన అధికారులకు సూచించారు.

**కోర్టు కేసులపై దృష్టి పెట్టండి..** జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో ఉన్న కోర్టు కేసులపై అధికారులు స్పందించాలన్నారు. చాలా పెద్దయెత్తున కోర్టు కేసులు ఉన్నాయని వీటిలో కంటెంప్ట్ కేసులు కూడా ఉన్నాయన్నారు. కేసులపై కౌంటర్ అఫిడవిట్లు, వకాల్టాలు ఫైల్ చేయాలన్నారు. జిల్లా అధికారులు కోర్టు కేసులకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పరచాలన్నారు. కోర్టు కేసులు పరిష్కారం జిల్లా, మండల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

**ప్రజా సమస్య పరిష్కార వేదికలో 330 దరఖాస్తులు..** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 330 అర్జీలు రాగా వాటిని సంబంధిత అధికారులకు అందజేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, జిల్లా పరిషత్ సిఇఓ ఖాదర్ వలి, జిల్లా పంచాయితీ అధికారి సుస్మితా రెడ్డి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ బి. గంగా భవాని, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ టి. వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెంచలయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ కు తెలియజేయండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్య తేజ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు.కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాల పై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునారావృత్తం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని,వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృత్తం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు.విభాగాల వారీగా రెవెన్యూ -2,ఇంజనీరింగ్ -11,టౌన్ ప్లానింగ్ -11,పబ్లిక్ హెల్త్ -1,హౌసింగ్ -4 ,అకౌంట్స్ -1,ఎస్టాబ్లిష్‌మెంట్ -1,మొత్తం 31 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 9494018118 నెంబర్‌కు వాట్స్‌ప్ ద్వారా లేదా 0861-2356777 అండ్ 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు.నిర్దేశించిన ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, సచివాలయ భవనాల్లో ప్రదర్శించి హెల్ప్ లైన్ విభాగంపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని కమిషనర్ తెలిపారు.అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ శర్మద,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య,మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు,సూపరింటెండెంట్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గంలో తాగునీటి కష్టాలకు చెక్ పెడదాం: ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**నెల్లూరు,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలోని 143 గ్రామ పంచాయతీల్లో ప్రజలెవ్వరూ ఇక మీదుట త్రాగునీరు కోసం ఇబ్బందులు పడకుడదని,అందుకు అనుగుణంగా ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు పని చేయాలని ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ అన్నారు.సోమవారం నెల్లూరులోని ఉదయగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇప్పుటి వరకు ఉదయగిరి నియోజకవర్గంలో జరిగిన జలసిరి పనులపై ఆరా తీసారు.అలాగే ఎన్టీఆర్ సృజల స్రవంతి ద్వారా ప్రజలకు ఏ మాత్రం తాగునీరు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ జలసిరి పథకం ద్వారా నియోజకవర్గంలో రైతులకు అత్యధిక సంఖ్యలో బోర్లు వెయించేలా ప్రణాళికలు తయారు చేయాలని,ఎన్టీఆర్ సృజల స్రవంతి పథకం ద్వారా అవసరమైన గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలన్నారు.రపతి ఒక్కరికి స్వచ్ఛమైన గ్రాగునీరు అందించి ఫ్లోరైడ్ రహిత నియోజకవర్గంగా ఉదయగిరి ని రూపుదిద్దేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని పేర్కొన్నారు.మూగజీవాల కోసం అవసరమైన చోట్ల బోర్లు వేసి,చేతి పంపులు అమర్చి పాడి రైతులకు అండగా నిలవాలన్నారు.గత టిడిపి ప్రభుత్వ హయంలో మంజూరై అసంపూర్ణంగా మిగిలిపోయి ఉన్న మదర్ ప్లాంట్ స్థితిగతులను అధికారులు పరిశీలించి వాటి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలనీ ఆదేశించారు.ఉదయగిరి నియోజకవర్గంలో త్రాగునీరు ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా ప్రత్యేక ప్రణాళికలతో ఆర్‌డుబ్ల్యూఎస్ అధికారులు కృషి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమములో ఆర్‌డబ్ల్యూఎస్ ఈ ఈ రాధయ్య,వింజమూరు డిఈఈ బి.భావనారాయణ,ఎనిమిది మండలాల ఏఈఈ లు ఎస్‌కె.మషోద్ అహ్మద్, సతీష్‌బాబు, ఎస్‌కె. జిలానీ భాష, టి.హరిత, ఆర్.హని నిష్మి, పి.జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** వైసిపి జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్సీగా ఉన్న పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఇటీవల వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు నగర ఇంచార్జి ఇవ్వడంతో ఆయనకు నెల్లూరు నగర వైసిపి అభిమానులు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి డివిజన్ల వైసిపి నాయకులు నగరంలో ప్రజల పక్షాన పోరాడేందుకు అండగా ఉంటామని శుభాకాంక్షలు తెలిపారు.

## రూరల్ ఎమ్మెల్యేని కలిసిన సన్నపరెడ్డి పెంచల్ రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు వైసిపి నగర అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచల్ రెడ్డి దసరా నవరాత్రులలో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో జరిగే కలశ స్థాపన అమ్మవారి మాలధారణ కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిని సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందించారు. ఎన్నో ఏళ్లుగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి సేవలో తరిస్తున్న సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి సోమవారం దసరా ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానించామని తెలిపారు.

## గ్రీవెన్స్ డేలో ఫిర్యాదుల స్వీకరణ



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 30 , ప్రభాతవార్త** జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఆంధ్రప్రదేశ్ సిహెచ్ సౌజన్య, ఇతర పోలీసు అధికారులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధ్యతల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సిబ్బందిని అదనపు ఎస్పి ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాధిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ వేదిక కార్యక్రమంలో మొత్తం 105 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక కార్యక్రమంలో టౌన్ డిఎస్పి డి. శ్రీనివాస రెడ్డి, రూరల్ డిఎస్‌పి జి. శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన డ్వామా పిడిగా బి. గంగాభవాని బాధ్యతలు స్వీకరణ



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ప్రభుత్వ బదిలీల ప్రక్రియలో భాగంగా నెల్లూరు జిల్లా నూతన డ్వామా పిడిగా బి. గంగాభవాని బాధ్యతలు స్వీకరించారు. సోమవారం నెల్లూరుకు చేరుకున్న బి. గంగాభవాని తొలుత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. మధ్యాహ్నం డ్వామా కార్యాలయంలో తమ ఛాంబర్‌లో నెల్లూరు నూతన డ్వామా పిడిగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో చిత్తూరు జిల్లా డ్వామా ఏపిడిగా పనిచేస్తు ప్రభుత్వ బదిలీలలో భాగంగా నెల్లూరు జిల్లా డ్వామా పిడిగా బాధ్యతలు స్వీకరించారు.

## ప్రజా పరిష్కార వేదికలో పనిచేయని ఆన్‌లైన్ వ్యవస్థ

### అర్జీదారులు తలుపుల దగ్గర అవస్థలు – నామమాత్రంగా టోకెన్ వ్యవస్థ
### 300 అర్జీలలో ఆన్‌లైన్





**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సర్వర్ సమస్యలు రావడం వల్ల జిల్లాలోని నలుమూలాలు నుండి వచ్చిన అర్జీదారులకు అర్జీ రాసిన తర్వాత సాధారణంగా ఆన్‌లైన్ చేసి టోకెన్ ఇస్తూ ఉంటారు. ఆ టోకెన్ ప్రకారం లోపలికి తమ తమ సమస్యను అధికారి దృష్టికి ప్రజలు తీసుకొని వెళ్తూ ఉంటారు. ఆన్‌లైన్ చేయడం వల్ల తమ సమస్య పరిష్కరించిందా లేదా అనేది తెలుసుకోవచ్చు కాని లైన్ సర్వర్ పంపించారు. సోమవారం మొత్తం 300 అర్జీలు వచ్చాయి. ఇవన్నీ ఆన్‌లైన్ చేయకపోవడంతో తమ సమస్య పరిష్కరిస్తుందా లేదా అనేది వేచి చూడవల్సిందే. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తిక్కన ప్రాంగణంలో గతంలో ఎన్నడు అర్జీదారుల కోసం తలుపులు మూసిన దాఖలాలు లేవు కానీ ఇప్పుడు ప్రజలు తలుపుల దగ్గర అవస్థలు పడాల్సి వస్తుంది. ఎప్పుడు ప్రజల కోసం తెరిచి ఉండే ప్రజా సమస్యల పరిష్కార వేదిక తలుపులు ఇప్పుడు మూతపడ్డాయి.

## నూకసానిని కలిసిన కోటపాటి



**కందుకూరు, సెప్టెంబర్30, ప్రభాత వార్త** విజయవాడ లోని టూరిజం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక, టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీని సోమవారం ఆయన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు.

## నేడు కైలాస భూమిలో అభివృద్ధి శంకుస్థాపన పనులు ప్రారంభం

### ఎంపీ , ఎమ్మెల్యేచే



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ కైలాస భూమిలో చేపట్టిన పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలను మంగళవారం పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలచే నిర్వహించడం జరుగుతుందని కైలాసభూమి అభివృద్ధి కమిటీ తెలియజేశారు. 20 లక్షల వ్యయంతో నిర్మించిన పార్థివదేహ వసతి భవనాన్ని , అదేవిధంగా 2 లక్షల వ్యయంతో నిర్మించిన హరిశ్చంద్ర విగ్రహ ప్రతిమను వీరు ప్రారంభిస్తారని, అదేవిధంగా క్షవరశాల, స్నానపు గదులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ కైలాస భూమిని కోవూరు , నెల్లూరు జిల్లా తదితర ప్రాంతాలకు సంబంధించి దాతల సహకారంతో ఎంతో సుందరంగా అభివృద్ధి చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మంగళవారం జరిగే ఈ కార్యక్రమానికి కోవూరు ప్రజానీకం , దాతలు తప్పనిసరిగా హాజరు కావాలని ఈ సందర్భంగా కమిటీ కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 13 లక్షల చెక్కు

### ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం ట్రేడర్స్ యూనియన్



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** విజయవాడ వరద బాధితులకు సంబంధించి వారిని తమవంతుగా ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ పెట్రోలియం ట్రేడర్స్ యూనియన్ ముందుకు వచ్చింది. ఈ మేరకు వారు అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి 13 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అసోసియేషన్ నేతలను ప్రత్యేకంగా అభనందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి పేరం రవికుమార్, కోశాధికారి ఏ. జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కిషోర్ కుమార్, సంయుక్త కార్యదర్శి నాని, జి. మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## వైభవంగా కసుమూరు మస్తాన్‌వలీ గంధోత్సవం

### దర్గాలో ఏఆర్,రెహమాన్ ప్రత్యేక పూజలు





**వెంకటాచలం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** దక్షణ భారత దేశంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన కసుమూరు మస్తాన్‌లీ 247వ గందోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.మేళతాళాలు పకీర్ల కోమ్మువాయిద్యాలు,మేళా తాల నడుమ గంధంను ఆదివారం రాత్రి బంగళ నుంచి ప్రత్యేక అలకరించి గుర్రపై గందాన్ని ఉంచి గ్రామంలో ఊరేంగిపు నిర్వహించారు.ఊరేగింపు సమయంలో గంధను తిలకంచేందు అదిక సంఖ్యలు భక్తులు అనేక రాష్ట్రాలు బారీ చేరుకున్నారు.కసుమూరు భక్తులతో కిక్కిరిసి పోయింది.ఎలాంటి అవచనీయ సంఘటను జగకుండా నెల్లూరు రూరల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసురావు సిఐ సుబ్బారావు ఆద్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.వేకువ జామన గంధం దర్గాలోకి ప్రవేశించింది.కడప పీఠాదిపతి హరిపుల్లా హుస్సేన్ ప్రత్యేక పార్దనలు నిర్వహించిన తరుదాత గందాన్ని దర్గాకు తాకించి అనంతరం భక్తులకు గందాన్ని భక్తులకు పంచారు.గంధాన్ని పంచే సమయంలో అదిక సంఖ్యలో భక్తులు గందం కోసం పోటి పడ్డారు.

**దర్గాలో ఏఆర్ రెహమాన్ ప్రార్ధనలు** ప్రముఖ సంగీత దర్శికుడు ఏఆర్ రెహమాన్ ప్రతి ఏటా కసుమూరు మస్తాన్‌వలీ దర్గా గంధ మహోత్సవంలో పాల్గొంటారు.ఈఏడాది కూడ రెహమాన్ వేకువజామున దర్గాలోకి చేరుకున్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.దర్గా ముజావర్లు రెహమాన్‌ను శాలువతో సన్మానించి పార్దనలు నిర్వహించారు.రెమామాన్ రావడంతో అదిక సంఖ్యలో భక్తులు రెహమాన్‌తో కరచలం చేసేందుకు పోటి పడ్డారు.

## ఎక్సైజ్ ఎస్ఐల నియామకం

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** జిల్లాలోని వివిధ ఎక్సైజ్ స్టేషన్లకు కొత్త ఎస్ఐలను నియమిస్తూ గుంటూరు ఎక్సైజ్ డిసి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు 1 జె. మురళీకృష్ణ, ఎస్. ప్రభాకర్ రావు, డి. శ్రీధర్, నెల్లూరు 2 శకుంతల దేవి, సయ్యద్ మునీర్ అహ్మద్, కోవూరు ఓ. ప్రతాప్ కుమార్, షేక్ మహబూబ్ భాషా, కందుకూరు ఎస్ఐ, ఉదయగిరి దీపక్ క్రాంత్, పొదలకూరు అంజయ్య, కె. హరిబాబు, ఇందుకూరుపేట, కావలి కే దేవికలను నియమించారు. ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్ఐలుగా పూర్ణ కుమార్, సయ్యద్ కాలేషావలిని నియమించారు.

## పౌష్టికాహారం సంపూర్ణ ఆరోగ్యం



**కావలి రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి తెలియచేశారు. డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో పౌష్టికాహార మసోత్స వాలు ముగింపులో భాగంగా కావలి పాతవూరులోని అంగన్‌వాడి కేంద్రంలో పోషకాహారలపై గర్భవతులకు, బాలింతలకు సోమవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డిలు మాట్లాడారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారించుట గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. అంగన్‌వాడి కేంద్రాలలో అందించే పోషకాహారాన్ని మహిళలు తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలతో పోషకాలు పుష్కలంగా లభిస్తాయని మహిళలు, గర్భవతులు, బాలింతలు, రక్తహీనత ఉన్నవారు వాటిని తీసుకోవాలని తెలియచేశారు. అనంతరం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో రక్తహీనతను అధిగమించడానికి ఐరన్ పాలిక్ సిరప్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు రమణమ్మ, జ్యోతి, సర్తాజ్, మహిళ సంరక్షణ కార్యదర్శి పవనకుమారి, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్టీసిబస్సు,మోటార్ బైకు ఢీ..ఒకరు మృతి



సంగం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త సంగం, కొరిమెర్ల రోడ్డు మలుపు వద్ద ఆర్టీసి బస్సును బైకు ఢీకొనగా నరసింహారావు అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు .విషయం తెలిసుకొని పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చెకుముఖి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి



**కావలి రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** కా వలి పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనం నందు నేడు జరుగుతున్న చెకుముఖి టాలెంట్ టెస్ట్‌ను విద్యా ర్థులు పాల్గొని విజయవంతం చేయాలని కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తోట వెంక టేశ్వర్లు తెలియచేశారు. జనవిజ్ఞానవేదిక కార్యాల యంలో సోమవారం తోట వెంకటేశ్వర్లు మాట్లా డారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముఖి సైన్స్ సంబరాల్లో భాగంగా నేడు ఉదయం 9 గంటల నుండి కావలి పట్టణస్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్ మొదలవుతుందని తెలియచేశారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు సెప్టెంబర్ 25వ తేదీన పాఠశాలల స్థాయి ల్లో నిర్వహించిన చెకుముఖి టాలెంట్ టెస్ట్‌ల్లో 8, 9 మరియు 10 తరగతుల నుండి తరగతికి ఒకరు చొప్పున ప్రతిభ కనపరచిన విద్యార్థులను ఎంపిక చేసి సంబంధిత పాఠశాలలు టాలెంట్ టెస్ట్‌కు పంపడం జరుగుతుందని తెలియ చేశారు. దాదాపు 40 ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున మొత్తం నూట ఇరవైమంది విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనే అవకాశం ఉందని తెలియచేశారు. పట్టణ స్థాయిలో ప్రతిబకనపర్చిన విద్యార్థులకు అక్టోబర్ 27వ తేదీన జరగబోవు జిల్లా చెకుముఖి టాలెంట్‌టెస్ట్‌కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలియచేశారు.

## విద్యార్దులకు బహుమతులు ప్రధానం



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం సామాజిక సమరతా వేదిక ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి కార్యక్రమం పురస్కరించుకొని ధ్యానమందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా గౌరవాద్యక్షులు మెవిడి శ్రీనివాసులు మాట్లాడుతు జాషువా పద్యాలు నేర్చుకున్న విద్యార్దులను అభినందించారు. వారికి బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమానికి బుచ్చి వేదిక గౌరవ అద్యక్షులు ఫణితి రమణయ్య అద్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో నరసింహమూర్తి, కార్యదర్శి గండికోట సుధీర్, కన్వీనర్ ఇనుగూరు సుబ్బారావు, యానాదయ్య, నాగభూషణం ,శ్రీనివాసులు, 70 మంది విద్యార్దులు 15 మంది ఉపాధ్యాయులు పది మంది వేదిక సభ్యులు పాల్గొన్నారు. పద్యపోటీల్లో గెలుపొందిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు.

## లైబ్రరీ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్యకు ఘన సన్మానం



సంగం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త సంగం జెడ్‌పి హైస్కూల్‌లో లైబ్రరీ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్యను ఘనంగా సన్మానించారు. వెంకటసుబ్బయ్య పదవి విరమణ చేసిన సందర్భంగా పాఠశాలలో ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 5 వందల మంది విద్యార్దులకు వెంకటసుబ్బయ్య సుమారు లక్ష రూపాయాలు విలువకలిగిన స్టీల్ వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్దులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య సేవలను కొనియాడారు.

## విద్యార్దులకు బహుమతులు ప్రధానం చేసిన విద్యాశాఖాదికారులు



కావలి (రూరల్) ,సెప్టంబర్ 30 ,ప్రభాత వార్త: కావలి మండలంలోని ఉన్నతపాఠ శాలలలో 8, 9మరియు పదవత రగతి విద్యార్దులకు సెప్టంబర్ 28వ తేదీన నిర్వహించిన మొదటి 3 స్థానాలలో ఎంపికైన విద్యార్దులందరికి సోమవారం కావలి మండలస్థాయి వరల్డ్ స్పేస్ వీక్ క్విజ్‌ను కావలిమండల విద్యావనరుల కేంద్రంలో విద్యాశాఖాదికారులైన బండి గోవిందయ్య,సిహెచ్ వెంకటసుబ్బయ్యల ఆద్వర్యంలో వ్రాత పూర్వక పరీక్షనిర్వహించారు.ఈపరీక్షలో కావలి మున్సిపల్ ఉన్నతపాఠశాల విద్యార్దిని ఎస్‌కె కౌసిన్‌మసీర రెండవస్థానంలో జెడ్‌పి బాలికల ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్దిని సిహెచ్ హారిక,తృతీయ స్థానంలో కావలి ఎపిటిడబ్లు బాయిస్ స్కూల్ విద్యార్ది వి వెంకటకిషోర్‌లు నిలిచారు.వీరికి కావలి మండల విద్యాశాఖాదికారులు శాస్త్రవేత్త పుస్తకాలను బహూకరించారు.

## పాపాత్ములకు శిక్ష పడాలి.. కల్తీ నెయ్యి నిగ్గు తేలాలి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వాడిన పాపాత్ములకు కఠిన శిక్ష పడాలని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున్ యాదవ్ డిమాండ్ చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో నిజానిజాలు బహిర్గతం కావాలని ఆయన కోరారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా ఆ పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, టిఐడిసిఓ చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు సోమవారం ఆయన స్థానిక శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో అంగప్రదర్శన, నారాయణ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ వేదగిరి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో అంగ ప్రదక్షణ సుదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాత నధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. గత వైసిపి పాలనంత పాపాల పుట్టగా మారిందని ఆరోపించారు. కలియుగ దైవం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అనేక అక్రమాలు జరిగాయని దీనిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఆనాడు జగన్ ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. సుందర్ రామిరెడ్డి, నజీర్ భాషా, గీత వైభవ్ ట్రస్ట్ చైర్మన్, శ్రీరామ్ లాయర్, గునుకుల కిషోర్, కృష్ణారెడ్డి, రవికుమార్, ఏటూరి రిషి, యాదవ్, హరిప్రసాద్ మాలే, కస్తూరి కొండాపురం, రేణుక, నిందిని, వరలక్ష్మి, ప్రసన్న, సుమలత, షేక్ ఆలియా, పవన్ యాదవ్, ఐటి చరణ్, వెంకటరమణ, శ్రీనివాసులు సోయంబేటి, కృష్ణమోహన్ రెడ్డి, సురేష్ బాబు గాంధీ నగర్, జూటూరు మహేష్ శర్మ, వినయ్ శర్మ, సూర్యశర్మ, మనోజ్ శర్మ, ఆనంద్ 35వ వార్డు, పసుపులేటి మహేష్, శ్రీనివాసులు నాయుడు, జొన్నవాడ, శీను ముదిరాజ్, జనసేన సైనికులు, వీర మహిళలు, జనసేన జిల్లా పార్టీ ఆఫీస్ ఇంచార్జి జమీర్ పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

**మనుబోలు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** మనుబోలు పోలీసు స్టేషన్‌కు సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ డీఎస్పీ జి.శ్రీనివాసరావు విచ్చేశారు. కొందూరు సత్రం వద్ద కంటైనర్‌లో జరిగిన చోరీపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో డీఎస్పీ మాట్లాడుతూ హైవేలో జరిగే రోడ్డు ప్రమాదాల నివారణపై, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం, మద్యంతాగి వాహనాలు నడిపే వారిపై చర్యల గురించి మాట్లాడారు. ఎస్సై రాకేష్‌తో డీఎస్పీ శ్రీనివాసరావు సమీక్షించి నెల్లూరు వెళ్లారు.

## ముగ్గురు కొత్త ఏఈలు బాధ్యతలు స్వీకరణ



**మనుబోలు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలులో సోమవారం ముగ్గురు కొత్త ఏఈలు బాధ్యతలు స్వీకరించారు. ఏపీ ట్రాన్స్ కో ఏఈ అనిల్‌కుమార్, హౌసింగ్ ఏఈ భాస్కర రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కసనానాయక్ బాధ్యతలు స్వీకరించారు. అధికారుల బదిలీల్లో భాగంగా వీళ్లంతా ఇక్కడి నుంచి బదిలీ అయిపోయిన వారి స్థానంలో వీళ్ళను నియమించారు. ఈ సందర్భంగా ఏపీ ట్రాన్స్‌కో ఏఈ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఇళ్లపైన సూర్యరశ్మి విద్యుత్ ఉపకరణాలు వాడుకోవాలని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు ప్రమాదాల నివారణపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే హౌసింగ్ ఏఈ భాస్కరరావు మాట్లాడుతూ జగనన్నకాలనీల్లో ఇళ్ల నిర్మాణంపై పురోగతిని వేగవంతం చేస్తామని చెప్పారు.

## వకృత్వ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన పెద్దపట్టపుపాలెం హైస్కూల్ విద్యార్థిని జాహ్నవి



**ఉలవపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** స్వ ర్ణాంధ్ర 2047 వికసిత్ భారత్ 2047లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఏపీ రాష్ట్రాన్ని 2047 నాటికి ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, విద్యార్థులకు గ్రామ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క పోటీల్లో సోమవారం ఉలవపాడు మండలం పెద్దపట్టపుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్నటువంటి ఆవుల జాహ్నవి జిల్లా స్థాయిలో నెల్లూరులో జరిగిన వక్తృత్వం పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే సలీం భాషా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థిని జాహ్నవికి అభినందనలు తెలియజేశారు.

## పెద్దపట్టపుపాలెం విద్యార్థులు ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ విభాగాల్లో జిల్లా స్థాయిలో ఎంపిక



**ఉలవపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ఉలవపాడు మండల పరిధిలోని పెదపట్టపాలెం నుండి సోమవారం మండల స్థాయిలో జరిగిన ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా అండర్-14, అండర్-17 విభాగాల్లో షార్ట్ ఫుట్, జావిలిన్‌త్రో, డిస్కస్‌త్రో రన్నింగ్, జంపింగ్, వాలీబాల్, కబడ్డీ, 4'100 రిలే విభాగాల్లో మొత్తం 43 మంది విద్యార్థులు నియోజకవర్గ స్థాయికి ఎంపికయ్యారు. నియోజకవర్గ స్థాయిలో అన్ని విభాగాల్లో కలిపి 34 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా వారందరిని ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే సలీం భాష, పీడీ దాసరి బాలయ్య, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## విద్యుత్ షాక్‌తో సూర్యనారాయణ మృతి



**ఉలవపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ఉలవపాడు రిజర్వ్ కాలనీకి చెందిన కుంట సూర్యనారాయణ(55) లారీకి కర్రలోడ్ చేయడానికి వెళ్లి సగం లోడ్ ఆత్మకూరులో చేసుకుని తిరిగి వెయిట్ బ్రిడ్జి కాటా దగ్గరకు వచ్చే సమయంలో మన్నేటికోట దగ్గర కరెంటు రోడ్డు క్రాసింగ్ లైన్‌కి తీగలు లారీకి తగలడంతో లారీలో ఉన్న కొంత మంది లారీ నుండి దూకగా సూర్యనారాయణ వ్యక్తి లారీ నుంచి దూకలేకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఉలవపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డుప్రమాదంలో వీఆర్‌ఒకు గాయాలు



**విింజమూరు, సెప్టెంబర్30 ప్రభాతవార్త:** వింజమూరు వీఆర్‌ఒ కంచర్ల రమణయ్య సోమవారం రోడ్డుప్ర మాదంలో గాయపడ్డాడు. ఎ.కిష్టీపురం నుండి వింజమూరు కార్యాలయానికి బైక్‌పై వస్తుండగా మార్గ మధ్యంలో కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడడంతో గాయపడ్డాడు. గాయపడిన వీఆర్‌ఒను స్థానికులు చికిత్సకై స్థానిక ప్రవేటు హాస్పెటల్‌కు తరలించారు.

## పంచాయతీకార్యాలయంలో సాధారణ ఆడిట్



**వింజమూరు, సెప్టెంబర్30ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ కార్యాలయంలో సోమవారం సాధారణ ఆడిట్ కార్యక్రమాన్ని ఆడిటర్ జి.వి.శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించిన జనరల్ ఫండ్, 15ఫైనాన్స్ నిధుల వినియోగం తదితరాలపై ఆడిట్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ఎన్.సృజన, కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వింజమూరు విద్యార్థులకు అభినందనలు



**వింజమూరు, సెప్టెంబర్30ప్రభాతవార్త:** వరద బాధితుల సహాయార్థం వింజమూరులోని శ్రీనేతాజీ వికాస్ విద్యాసంస్థల విద్యార్థులు 1,12,000 రూపా యలను వసూలు చేసి విద్యాసంస్థ అధినేత కె.వి.రత్నంకు అందజేశారు. సోమవారం పాఠశాలలో కె.వి.రత్నం విరాళాలను సేకరించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు వరద బాధితుల సహాయార్థం స్పందించిన తీరు అభినందనీయమన్నారు. ఎవరికైనా ఎక్కడైనా ఇబ్బంది కలిగితే స్పందించే గుణాన్ని చిన్న వయసునుండి కలగడం హర్షణీయమన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురుస్వామి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం



**వింజమూరు,సెప్టెంబర్30ప్రభాత వార్త:** వింజమూరులోని శ్రీగంగా అన్నపూర్ణ సమేత శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఫణీంద్రాచార్యుల ఆధ్వర్యంలో శర న్న వరాత్రి బ్రహ్మోత్స వాలు అక్టోబరు 3నుండి ప్రారంభమవుతాయని ఆలయ భక్త బృందం తెలిపారు. 3వ తేదీ శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం -చిలమకూరి కోటేశ్వర్‌రెడ్డి -వెంకటరమణమ్మ దంపతులు, 4న గజలక్ష్మి అలంకారం - సూరం గోవిందరెడ్డి కుటుంబ సభ్యులు లక్ష్మి, కుమారులు నిరంజన్‌రెడ్డి, వెంకటచర ణ్‌రెడ్డి, అమూల్యారెడ్డి, 5న ధనలక్ష్మి అలంకారం - గంగిశెట్టి కామేశ్వరరావ్ ధర్మపత్ని స్వరాజ్యలక్ష్మి ,గంగిశెట్టి బసవయ్య ధర్మపత్ని భారతి, గంగిశెట్టి రామయ్య కుమారుడు కామేశ్వరరావ్-లక్ష్మి, హజరత్తయ్య-రాజేశ్వరి, సుధా కర్-ధనలక్ష్మి, వారి కుమారులు, 6న గాయత్రీ అలంకారం - కొండా గరుడయ్య , కొండా రామచంద్రయ్య, కొండా చలమయ్య, వెంకట్రామయ్య, కృష్ణయ్యలు కుటుంబ సభ్యులు కొండా వెంకటేశ్వర్లు- వీరకుమారి, కొండా రమణాజీ - సుభద్రాదేవి, కొండా వెంకటప్రసాద్ - ఉషాపద్మ, కొండా శ్రీనివాసులు - వాసవి, కొండా కళ్యాణచక్రవర్తి -ప్రతిభ, కొండా వెంకటేశ్వర్లుబాబు-సుధారాణి, కొండా రామచంద్రరావ్-సౌజన్య వారి కుటుంబ సభ్యులు , 7న రాజరాజేశ్వరదేవీ అలంకారం- గని యువరాజ్ -గౌరి, గని బాలాజీ - స్వాతి, లెక్కమనేని శ్రీకృష్ణ-నీరజ, 8న మోహినీ అలంకారం - ఏల్చూరి కుటుంబ సభ్యులు వెంకటచలంశెట్టి - సీతమ్మ కుమారులు ఏల్చూరి వెంకటేశ్వరు ్ల (చలపతి) వారి కుమారులు, ఏల్చూరి పాండురంగమన్నార్ కుమారులు , ఏల్చూరి రాధాకృష్ణమూర్తి, ఏల్చూరి శ్రీనివాసులు, మురళి, కుమారులు. 9న సరస్వతీదేవి అలంకారం - కొండ్రెడ్డి వెంకటేశ్వర్లు-ప్రమీల, కుమారులు కొండ్రెడ్డి శ్రీనివాసులు-సుభాషిణి, శ్రీకాంత్‌రెడ్డి-మౌనిక, 10న దుర్గాదేవి అలంకారం -కటకం కొండయ్య-కాంతమ్మ, కుమారులు కటకం ప్రసన్నకుమార్-ద్రాక్షారాణి, అనుమచందన, చైతన్యకుమార్, హనుమప్రియాంక, రేయాన్స్, గుంపెర్ల సాయినిషాంత్, అనుమప్రవల్లిక, వెంకటధన్విక్, కటకం హనుమ నితీష్‌కుమార్ , 11న మహిషాసురమర్ధిని - నడిమూరు భక్తబృందం, 12న విజయలక్ష్మీ అలంకారం - గురజాల సోదరులు, కుమారులు. ఉభయకర్త లుగా వ్యవహరిస్తారని ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి , ఆలయ శివ భక్తబృందం తెలిపారు.

## రాష్ట్ర స్పోర్ట్స్‌కు నరసాపురం విద్యార్థులు



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం నరసాపురంలోని ఎంవీఆర్‌ఆర్ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు ఎన్నికయ్యారు. సెప్టెంబర్ 27వ తేదీన స్కూల్ గేమ్స్ సమాఖ్య, నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ జరిగాయి. ఈ పోటీల్లో నరసాపురం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చూపి నెల్లూరు జిల్లా విజేతగా నిలిచారు. అండర్-17 ఇయర్స్ అమ్మాయిల విభాగంలో పి.ఇందు 200 మీటర్లు, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్‌లో విజేతగా నిలిచింది. అండర్-14 ఇయర్స్ అమ్మాయిల విభాగంలో పి.జ్యోతి 200 మీటర్లు, 400 మీటర్లు, లాంగ్ జంప్‌లో విజేతగా నిలిచింది. వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు శ్రీకాకుళంలో జరిగే పోటీలలో నెల్లూరు జిల్లా నుండి పాల్గొంటారు. సోమవారం పాఠశాల నందు అభినందన కార్యక్రమం నిర్వహించి వీరు రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు గ్రామానికి మరియు తల్లి దండ్రులకు మంచిపేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని నిడుముసిలి గ్రామంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల ప్రకారం ఇందుకూరుపేట ఎస్సై నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో దొంగతనాలు, నేరాలపై సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దొంగతనాలు, నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనుమానిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో తయారు చేసిన పౌష్టికాహారం తీసుకోవాలి



గుడ్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త ఉలవపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని గుడ్లూరు మండలంలోని గుడ్లూరు-2 సెక్టార్‌లోని చినలాట్రిపి సచివాలయం పరిధిలోని చిన లాట్రిపి అంగన్‌వాడీ సెంటర్ నందు కిశోర బాలికలను, గర్భవతులకు, బాలింతలకు ఇతర తల్లులకు పౌష్టికాహారం గురించి తెలియజే శా రు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కే.కామేశ్వరి మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయాలు, పాలు, పండ్లు, సజ్జలు, రాగులు, జొన్నలు, చిరుధాన్యాలు తీసుకోవాలని గర్భవతులు, బాలింతలకు తెలియజేశారు. రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పంచాయతీ ప్రెసిడెంట్ ఎం.శివపార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాపోషణ ముగింపు కార్యక్రమం



**లింగసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** మండలంలోని పెద్దపవని సెక్టార్ పరిధిలోని చిన్నపవని 1,2,3 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉలవపాడు సీడీపీఓ అరుణ ఆదేశాల మే రకు పోషణ ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపవని సెక్టార్ సూపర్‌వైజర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ గర్భం దాల్చిన ప్రతి మహిళ వెంటనే అంగన్‌వాడీ కేంద్రా ల్లో పేరు నమోదు చేసుకోవాలని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టి కాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రక్తహీనత నివారించడానికి ప్రతి రోజు క్యారెట్,బొప్పాయి,టమోటా, బీట్రూట్, ఆకుకూరలు, పాలు,గుడ్లు, కూరగాయా లు తీసుకోవాలని వివరించారు. గర్భిణీలకు శ్రీమంతం, ఏడు నెలల పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఏఎన్ఎం, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మహోత్సవ ముగింపు కార్యక్రమం



**లింగసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** లింగసముద్రం సెక్టార్ పరిధిలో పెంట్రాల అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషణ మహోత్సవ ముగింపు కార్యక్రమం జరిగింది. ఉలవపాడు ప్రాజెక్టు ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ రాధా పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. రాధా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బలవ ర్ధమైన పోషణ కలిగిన ఆహారాలను తీసుకోవాలని, శుభ్రతను పాటించాలని సూచించారు. పార్వతి, గౌతం, శ్రావణి, రత్నమ్మ, ఎంఎస్‌కే శశికళ, గర్భవతులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల్లో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



**కందుకూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ఆత్మా ఒంగోలు డీపీడీ సుబ్రహ్మే శ్వేశ్వర, వారి సిబ్బంది టంగుటూరు, జరుగుమల్లి, ఒంగోలు మండలాల నుండి రైతులను, రైతు మహిళలను కేంద్రం నందు కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరుకు విజ్ఞాన యాత్రకు తీసుకురావడం జరిగింది. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త వాడ్ డాక్టర్ జి.ప్రసాద్‌బాబు కేవీకేలో చేపడుతున్న మినుము, కంది, పెసర, మినుము, సజ్జ పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతులను పొలంబడి నిర్వహించి తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం కంది 30 నుండి 60 రోజుల దవలో కలదని, ఈ దశలో వెర్రి తెగులు వచ్చే అవకాశం ఉందని దీని నివారణకు 35 రోజులకు నీటిలో కరిగే గంధకం 500 గ్రాములు లేదా డైకోఫాల్ మందును 1.0 లీ, 65 రోజులకు ప్రోఫగ్రెట్ 5 శాతం ఈసీ మందును300 మి.లీ తప్పకుండా పిచికారి చేసుకోవాలన్నారు. వెర్రి తెగులు నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుంది. కనుక నల్లిని నివారణ చేసుకోవాలని తెలిపారు. వేరుశనగలో 40 రోజులకు జిప్సం ఎరువును ఎకరాకు 200 కిలోలు వేసుకోవాలని తెలిపారు. మినుము విత్తుకునే రైతులు కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 60 ఎఫ్ఎస్ మందుతో 5 గ్రాములు కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ది చేసుకోవాలని తెలిపారు. శనగ విత్తుకునే రైతులు కిలో విత్తనానికి 1.5 గ్రాముల టేబుకొనజోల్ మందుతో విత్తనశుద్ది చేసుకోవాలని తెలిపారు. అలాగే అన్ని పంటలలో అజతోబాక్టర్, పీఎస్‌బీ, కేఎస్‌బీ, ట్రైకోడెర్మ విరిడి, సూడోమోనాస్ జీవన ఎరువులను ఎకరాకు 2 కిలోల చొప్పున 100 కిలోల పేడ ఎరువులో కలిపి 15 రోజులు మగ్గబెట్టి ఆఖరు దుక్కిలో పొలంలో వేసుకోవాలని తెలిపారు. పొగాకు పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పొగాకు నారులో వేరుకుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే మొలకెత్తిన తర్వాత 10 చదరపు మీటర్ల బెడ్డుకి వారానికి ఒక సారి 50 గ్రాములు అమ్మోనియం సల్ఫేట్, 25 గ్రాముల సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలని తెలిపారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేష్ వివిధ పంటలలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏడీఏ రామ్‌మోహన్, ఏవోలు శేషమ్మ, యుగంధర్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని బాలిక మృతి



**కావలి రూరల్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** గుర్తుతెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన సన్నిబోయిన మైథిలి (15) మృతి చెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. సన్నిబోయిన మైథిలి ముండ్లమూరిపాలెం జెడ్పీ హైస్కూల్ నందు 10వ తరగతి చదువుకుంటూ పల్నాడు జిల్లా వినుకొండ స్కూల్ నందు సెప్టెంబర్ 28వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు స్టేట్ లెవల్‌మీట్‌కు తోటిపిల్లలతో కలిసి వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో సోమవారం ఒంగోలు ఆర్‌టిసి బస్టాండ్‌లో బస్సు దిగి వాళ్ల గ్రామానికి చెందిన కుంచాల కృపాకర్ యొక్క స్కూటిలో ఒంగోలు నుండి నెల్లూరుకు వెళుతూ మార్గమధ్యలో కావలి మండలం మద్దూరుపాడు సమీపంలోని ఆర్‌కె దాబ వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మైథిలికి బలమైన గాయాలు కావడం జరిగింది. కృపాకర్‌కు కూడా గాయాలు తగిలాయి. వీరిని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లగా మైథిలి చనిపోయినట్లు ఆమె తండ్రి సన్నిబోయిన వేణు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు మేరకు కావలి రూరల్ యస్ఐ యం.బాజిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెల్లపాడులో 3వ తేదీనుండి దేవీ నవరాత్రులు

**కలిగిరి, శప్టెంబర్30, ప్రభాతవార్త;** తెల్లపాడులో వెలసిన శ్రీబద్రకాళీ అమ్మవారి నవరాత్రి వేడుకలు అక్టోబర్ 3నుండి10రోజులు జరుగు తున్నట్లుఆలయ ధర్మకర్త జూపల్లి వెంకటేశ్వరరావు (జెవి)ఓ ప్రకటనలో తెలిపారు.ఎంతో విశిష్టత కలిగిన యశ్రీ బద్రకాళీ అమ్మవారి వేడుకలు దశరా నవరాత్రులుజరుగు తున్నందున అనేక ప్రాంతాలనుండి అమ్మవారి బక్తులు వేలాదిగా వేడుకలకు హాజరు కానున్నారన్నారు. నవరాత్రి వేడుకల్లో మొదటిరోజుగురువరం శ్రీ బాల త్రిపుర సుందరిగా, 4వ తేదీ శుక్రవారం గాయత్రీ దేవిగా, 5వ తేదీ శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరిగా బక్తులకు అమ్మవారుద ర్శనమిస్తారన్నారు.6వ తేదీ ఆదివారం శ్రీ సరస్వతీ దేవిగా,7వతేదీ సోమవారం శ్రీ అన్నపూర్ణాదేవీగా, 8వతేదీ మంగళవారం శ్రీ మహాలక్ష్మీదేవిగాబక్తులకు దర్శనమిస్తారు. 9వ తేదీ బుదవారం శ్రీ రాజరాజేశ్వరిదేవిగా,10వతేదీ గురు వారం శ్రీ దుర్గాదేవిగా,11 శుక్రవారం మహిషాసుర మర్దినిగా12వ తేదీ విజయ దశమి సందర్భముగా శ్రీ బద్రకాళీ అమ్మవారి నిజరూపంలో బక్తులకు దర్శన మిస్తారు.ఈ పదిరోజుల పాటు జరిగే వేడుకల్లో ప్రతిరోజూ ఉదయం6గంటలకు శ్రీ బద్రకాళీ అమ్మ వారికివిశేష పంచామృత స్నాపనఅభిక్షేకాలు,అమ్మవారికిఅలంకరణ,తీర్ద ప్రసాదాలు కార్యక్రమాలు జరుగుతుంటాయి.సాయం సంధ్యా సమయంలో అమ్మవారికి విశేష కుంకమార్చనలు,తీర్ద ప్రసాదాలుఇవ్వడం జరుగుతుందన్నారు.12వతేదీన అ మ్మవారి గ్రామ ఉత్సోహం, అన్నదానాలు, సాంస్కృతిక కార్యమాలు కన్నుల విందుగా జరుగ నున్నాయని ఆలయ ధర్మకర్త, ఆలయ వేద పండితులు తెలియ జేశారు.

## బుచ్చి ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సిఐగా కె.పి కిషోర్



**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్ సిఐగా కె.పి కిషోర్ బాధ్యతలు స్వీకరించారు .సాధరణ బదలీలలో భాగంగా ఆయన బుచ్చిరెడ్డిపాళెంకి బదలీ అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతు మండలంలో బెల్ట్ షాపులు వంటి నిర్వహిస్తే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే గంజాయి వంటి ఎక్కడైనా ఉన్నట్లు తెలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు.

## టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి బీదను సత్కరించిన గుండ్లపల్లి



**కావలి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రను కావలి టిడిపి సీనియర్ నేత గుండ్లపల్లి మురళి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి బుద్ధుడి బొమ్మను అందచేసి సత్కరించారు. బీద రవిచంద్రకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి మంత్రిగా నియమించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని నమస్కరించి కోరుతున్నాన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వాసులందరూ బీద రవిచంద్రను మంత్రిగా కూర్చోబెట్టాలని కోరుకుంటున్నారని మురళియాదవ్ తెలిపారు.

## ముగిసిన పౌష్టికాహార మాసోత్సవాలు




**బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** గత నెల రోజులపైన నిర్వహిస్తున్న పౌష్టికాహార మాసోత్సవాలు సోమవారం బుచ్చిరెడ్డిపాళెంమండలంలో ముగిశాయి. ఈకార్యక్రమంలో సిడిపిఒ జ్యోతి, ఎసిడిపిఒ అరుణ పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. సూపర్‌వైజర్లు ఉమా, శకుంతల, రాధిక,ప్రసన్న, సుమిత్ర, రమణి,నిర్మల, పద్మావతి, నాగభూషణమ్మ పా ల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు సిడిపిఒ,ఎ సిడిపిఒ పౌష్టికాహార వారోత్సవాల గురించి తెలియజేశారు. అంగన్‌వాడీ కార్య కర్తలు తల్లులకు,గర్భవతులకు ఎప్పటికప్పుడు వారికి ఆరోగ్యంపై సూచనలు ఇవ్వాలని సూచించారు. ఏ అంగన్‌వాడీ సెంటర్ పరిధిలో రక్త హీనత కేసు ఒక్కటి కూడా రాకుండా చూడాలని వారు తెలిపారు. పూర్తి స్థాయిలో గర్భవ తులందర్ని ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు చేయించుకునేవిధంగా చూడాలని వారు తెలిపారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇస్తున్న మార్గదర్శకాలు పాటించాలని వారు సూచించారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్



**సంగం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** సంగం ఎస్ఐగా రాజేష్ బాధ్యతలు స్వీకరించా రు. ఈసంద ర్భంగా సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. సాదరణ బదలీలపై ఆయన సంగంకి వచ్చారు. మొదటగా సంగమేశ్వరుని దర్శించుకొని తరువాత బాధ్యతలు స్వీకరించారు. మండలంలో లాండ్ ఆర్డర్ ఖచ్చితంగా అమలు చేస్తానని,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.

## భజన గురువుల ఆత్మీయ సమావేశం



**సంగం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** అఖిల భారత హిందూ మహాసభ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలవరపు కార్తికేయ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా సంగం మండలం తిరమన కొండపై వెలసిన శ్రీరాజరాజేశ్వరీదేవి జ్ఞానపీఠం నందు సంగం మండలం భజన గురువుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జ్ఞానపీఠం పీఠాదిపతి రాజరాజేశ్వరానందస్వామి విచ్చేశారు. సమావేశం అనంతరం భజన గురువులను స్వామీజి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అనుగ్రహబాషణం చేశారు.

## ఎస్ఐ సంతోష్‌రెడ్డిని సన్మానించిన దొడ్ల కోదండరామిరెడ్డి



బుచ్చి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్‌రెడ్డిని తెలుగుదేశం నాయకులు దొడ్ల కోదండ రామిరెడ్డి శాలు కప్పి ఘనంగా సన్మానించారు. కోదండరా మిరెడ్డి మండలంలో పరిస్థితులు,టౌన్‌లో పరిస్థితులు ఆయనకు వివరించారు.మండలంలో శాంతి భద్రతలు కాపాడే విధంగా కృషి చేయాలని అన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



**వింజమూరు, సెప్టెంబర్30 ప్రభాతవార్త:** మం డలం చాకలికొండ గ్రామంలోని కార్తికేయ రైతు డిపోను సోమవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో ఎరువుల అమ్మకాల్లో వ్యత్యాసాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు జరిపినట్లు వెల్లడైందని విజిలెన్స్ అధికారి వేణుగోల్ తెలిపారు. 2,96,013రూపాయల విలువకలిగిన 15.25టన్నుల ఎరువులను సీజ్ చేశామన్నారు. నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం 6ఎ కేసు నమోదు చేశామన్నారు. ఈకార్యక్రమంలో వింజమూరు వ్యవసాయాధికారి శివనాగప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## సఫాయిమిత్రగా తిరుపతి ఎంపిక



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరిచుకుని అక్టోబర్ 2వ తేదిన ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక కార్యక్రమానికి కోవూరు మండలం కోవూరు పంచాయతీకి చెందిన మేస్త్రి జి. తిరుపతి సఫాయిమిత్రకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి రావాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం నుంచి తిరుపతికి ఆదేశాలు రావడం జరిగింది. కోవూరు పంచాయతీ పరిధిలో పారిశుధ్య విషయంలో ప్రత్యేకంగా చొరవ తీసుకుని పారిశుధ్య కార్మికుల్లో అవగాహన పెంచి గ్రామాన్ని క్లీన్ గ్రామంగా చేసే లా తిరుపతి అహర్నిశలు కృషి చేసేవారు. ఈ మేరకు తిరుపతిని న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమానికి ఎంపిక చేయడం పట్ల మండల స్థాయి అధికారులు , పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సహచర పారిశుధ్య కార్మికులు ప్రత్యేకంగా సంతోషం వ్యక్తం చేశారు.

## జిల్లా స్థాయిలో ప్రదమస్థానం సాదించిన మానస



**చేజర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** జిల్లా స్థాయిలో విద్యారంగంలో తీసుకొని రావలసిన సంస్కరణలు అనే అంశంపై సోమవారం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో చేజర్ల మండలంలోని మానస ప్రవేటు స్కూల్ విద్యార్ధిని పి రానేమ్మ మొదటి స్థానం దక్కించుకుంది.ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర 2047 కు సంబందించి విద్యారంగంలో తీసుకోవలసిన మార్పుల గురించి డిబేట్ నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని అన్ని మండలాల పాఠశాల విద్యార్ధిని విద్యార్థులు పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో రానేమ్మకు జిల్లా స్థాయిలో మొదటి స్థానం దక్కింది.దీంతో పాఠశాల యాజమాన్యం సుధాకర్‌రెడ్డి ఉపాధ్యాయని, ఉపాధ్యాయులను అభినందించారు.

## అశోక్ చక్రవర్తి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



**గుడ్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** గుడ్లూరు పోలీసు స్టేషన్ ముందు సోమవారం ఉద్రిక్తత నెలకొంది. అశోక్ చక్రవర్తి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. అసలు కారణం ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదం అని తెలుస్తుంది. మండల పరిధిలోని అడవిరాజుపాలెం గ్రామానికి చెందిన అశోక్ చక్రవర్తి తన గ్రామం నుండి తన ఆటోతో బయలుదేరి ఎమ్మెస్సార్ కళాశాల సమీపానికి చేరుకున్నారు. అదే సమయంలో అటుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ప్రమాదవశాత్తు అశోక్‌చక్రవర్తి కాలు శరీరం నుండి వేరుపడింది. బంధువులు కందుకూరు ఏరియా వైద్యశాలకు తీసుకురాగా పరిస్థితి విషమించడంతో ఒంగోలు తరలించారు. ఒంగోలులో చికిత్స పొందుతూ చక్రవర్తి మృతి చెందారు. ఈ నేపధ్యంలో మృతుని భౌతికదేహంతో కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఒకటే నినాదం చేశారు.. ప్రమాదానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ నేపధ్యంలో పోలీసు అధికారులు ఆ ప్రాంతానికి చేరుకుని కుటుంబ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులకు సర్దిచెప్పేందుకు ప్రయత్నం చేశారు.

## బదిలీ అయిన తేజస్వికి ఘన సన్మానం



**కందుకూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** మండలంలోని మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ బదిలీపై వలేటివారిపాలెం మండలం శాఖవరం ఉన్నత పాఠశాలకు వెళ్తున్న జి.తేజస్వికి సోమవారం ఘనంగా అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్రెపాటి మాల్యాద్రి అధ్యక్షత వహించడం జరిగింది. శ్రీ తేజస్వి పాఠశాలకు అందించిన సేవలను ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది కొనియాడారు.తేజస్విని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతరసిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టాభిరామిరెడ్డిని కలిసిన గిరిజరావు



**నెల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరక్టర్‌గా నియమితులైన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ చౌక ధరల దుకాణ దారుల సంఘాల సంక్షేమ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునగ గిరిజరావు కార్యవర్గ కమిటీ సభ్యులు బి.మాల్యాద్రి, డి.పరమేష్, కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు.

## జగన్ డిక్లరేషన్ ఇవ్వలేడు

### - ఇస్తే ఇంటికి రానివ్వరు గుండ్లపల్లి



**నెల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** తిరుమలలో వెంకటేశ్వరస్వామి దర్శనానికి జగన్ ఇకపై రాడని వస్తే ఎక్కడ డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుందని అందులవల్ల రాడని ఒక వేళ జగన్ డిక్లరేషన్ ఇస్తే జగన్ని ఆయన భార్య అయిన భారతీ రెడ్డి ఇంటికి రానివ్వదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్పల్లి భరత్ కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భరత్ కుమార్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకు వస్తున్నాడని చెప్పి పెద్ద బహిరంగ సభకు ప్లాన్ చేశారని, నేను తప్పు చేయలేదు అనే భావన కల్పించాలని జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నం చేశారని, పవన్ కళ్యాణ్ దీక్ష తీసుకొని స్పందించిన తరువాత ప్రపంచంలోనే ఒక మార్పు వచ్చిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని తిరుమలకు ఎవరు రావద్దనలేదన్నారు. అయితే జగన్ రాకుండా ఎందుకు విరమించుకున్నారని ఆయన ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి డిక్లరేషన్ ఇవ్వమంటే ఎందుకు ఇవ్వడం లేదు అని ఆయన సూటిగా ప్రశ్నించారు. హిందువులు హిందువులనే విమర్శిస్తున్నాని ఇది ఇలా దుర్మార్గమని , కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇల్లు, పొన్నవోల సుధాకర్‌రెడ్డి ఇల్లు ముట్టిడిస్తామని ఆయన హెచ్చరించారు. వైసీపీ పాలనలో కిరీటాలు, బంగారం ఎలా మాయవయ్యే అని ఆయన ప్రశ్నించారు. తిరుమల లడ్డు కల్తీ విషయంలో జగన్‌మోహన్‌రెడ్డి నుంచి చైర్మన్ వరకు విచారణ జరిపి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. హిందువులు ఐక్యత కొరవడిందని, మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎంపీలు మాలలు వేసుకుని బుకాయిస్తున్నారని, రాబోయే రోజుల్లో హిందూ సమాజమంతా ఏకమవుతుందని ఆయన తెలియజేశారు. జిల్లా నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర బాధ్యతలో ఉండే వాళ్ళు ప్రజల్లోకి వెళ్లి సభ్యత్వం చేస్తున్నారని అభినందించారు. రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి నామామీ గంగే కన్వీనర్ మిడతాల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యారాబోలు రాజేష్,జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్, మోర్చాఅధ్యక్షులుఅశోక్ నాయుడు, ప్రసాద్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ,సుబ్బారెడ్డి, సుమన్, ప్రజాప్రతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా రమాదేవి బాధ్యతలు



**సైదాపురం, సెప్టెంబర్ 30, ప్రభాత వార్త** సైదాపురం మండలం నూతన తహశీల్దార్‌గా ఈ.రమాదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన టి.ప్రవీణ్‌కుమార్ పల్నాడు జిల్లా బదిలీపై వెళ్ళడంతో రమాదేవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ సాధారణ బదిలీల్లో భాగంగా సైదాపురం మండలానికి రావడం జరి గిందని తెలిపారు. రెవెన్యూ పరమైన సమస్యలు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకునిరావాలని, సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు.

## కోవూరు ఎక్సైజ్ సీఐగా కిషోర్



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా కిషోర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా బాధ్యతలు స్వీకరించిన కిషోర్‌ను కోవూరు ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## బాక్సింగ్ పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటాలి



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి పెట్టాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ నెలలో కృష్ణా జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు సంబంధించి అండర్-19 జిల్లా స్థాయి బాలబాలికల క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల పట్ల దృష్టి సారిస్తే మెదడు పదును పెట్టి మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తాయన్నారు. భారతదేశంలో 120 కోట్ల మంది జనం ఉన్నప్పటికీ ఒలింపిక్స్ లాంటి గేమ్‌లో ఆశించిన మేర మన దేశం పథకాలు సాధించలేకపోతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి క్రీడల పట్ల దృష్టి సారించాలన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ జిల్లా జట్టుకు ఎంపికైన బాక్సింగ్ క్రీడాకారులు నవంబర్ నెలలో కృష్ణా జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో మంచి ప్రతి కనబరిచి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న దేవిక క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ పాఠశాల నుంచి మంచి క్రీడాకారులను తయారు చేస్తున్నారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినంది స్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి మాట్లాడుతూ ఈ రోజు జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు కోచ్‌లు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించి రాష్ట్ర స్థాయిలో తమ సత్తాచాటి ఎక్కువ పతకాలను సాధించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, విద్యార్థి కమిటీ చైర్మన్ షాహీన, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ పలు సూచనలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిజికల్ డైరెక్టర్లు సిరాజ్ అహ్మద్, బీవీ రమణయ్య, రేణుక, కల్పన, పుల్లమ్మ, అరోరా, దేవిక, పీఈటీలు సాయితేజ, నాగరాజు, వెంకటసుబ్బమ్మ, తదితరులు ఉన్నారు.

## జిల్లా బాక్సింగ్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు



**కోవూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత క్రీడా ప్రాంగణంలో సోమవారం జరిగిన అండర్-19 జిల్లా బాక్సింగ్ బాలికల జట్టుకు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరిలో ఎన్. లహరి, బి. ప్రవళిక, కె. అక్షయ, జి. భవ్య విహారి, జి. వైజయంతి, కె. బాల చంద్రిక, కీర్తన, బి. అమూల్య, జి. లలిత, ఏ. జగతి సింగ్, జి. సుచిత్రలు ఉన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మాత్రమే ఈ జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని అసోసియేషన్ కార్యదర్శి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిజికల్ డైరెక్టర్లు సిరాజ్ అహ్మద్, బీవీ రమణయ్య, రేణుక, కల్పన, పుల్లమ్మ, అరోరా, దేవిక, పీఈటీలు సాయితేజ, నాగరాజు, వెంకటసుబ్బమ్మ, తదితరులు ఉన్నారు. .

## వరదబాదితులకు అపుస్మా సర్వేపల్లి పాఠశాలల ఆధ్వర్యంలో 392371 సేకరణ



**నెల్లూరు,సెప్టెంబరు30 ప్రభాతవార్త-విద్య** విజయవాడ వరద బాధితుల సహాయార్థం అపుస్మా సర్వేపల్లి నియోజకవర్గంలోని పాఠశాలల కరస్పాం డెంట్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మొత్తంగా 392371 నగదు సేకరించారు. సోమవారం ఈ నగదు మొత్తాన్ని చెక్కురూపంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్, కోశాధికారి కృష్ణారావులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతు విద్యార్థుల్లో సేవాభావం కలిగించటం, సమాజం పట్ల వారికి మంచి లోచన కలిగించేందుకు ఇటువంటి సేవా కార్యక్ర మాలు ఉపకరిస్తాయన్నారు. జిల్లాలోని అన్నీ నియోజక వర్గాలనుండి సేకరించిన నగదు మొత్తాన్ని త్వరలో నిర్వహించబోయే అపుస్మా రాష్ట్ర సమావేశాల్లో మంత్రి వర్యులు నారా లోకేష్ చేతులమీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి అం దించటం జరుగుతుందన్నారు. విరాళాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేసిన అందరికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్వేపలి అపుస్మా అధ్యక్షులు సుబ్బరాయుడు, కోశాదికారి చంద్రబా బు,గౌరవాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీపక్‌రెడ్డిని సన్మానించిన బీద రవిచంద్ర



**నెల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త- వైద్యం** ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డవలప్‌మెంట్ (సీడాప్) కార్పొరేషన్ చైర్మన్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన గుణపాటి దీపక్‌రెడ్డిని విజయవాడలోని నందమూరి తారక రామారావు ఆర్టీసీ హౌస్ కార్యాలయం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. గుణపాటి దీపక్‌రెడ్డితో పది విషయాపై వారిరువురు చర్చించుకున్నారు.

## అబ్దుల్ అజీజ్‌ను కలిసిన శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త- వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ప్రకటించబడ్డ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్‌ను సోమవారం నగరంలోనిహరనాథపురంలో ఉన్న అజీజ్ నివాసంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అజీజ్‌కి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు అంచూరి శ్రీనివాసులు నాయుడు ఉన్నారు.

## వరద బాధితుల సహాయార్థం లోకేష్‌కి రూ.50లక్షల చెక్కు



**నెల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయక నిధికి సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు పాశం సునీల్ కుమార్, మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో రూ.50లక్షల విరాళం చెక్కును ఉండవల్లి సచివాలయంలోని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి ఆయన ఛాంబర్లో అందించిన పెన్వర్ కంపెనీ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ పిలిప్స్ థామస్, డైరక్టర్ గంటా మధుకృష్ణ, కంపెనీ ప్రతినిధులు ప్రసాద్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీకు కిషోర్స్‌రత్నం విద్యార్థుల ఎంపిక




**నెల్లూరు,సెప్టెంబరు 30ప్రభాతవార్త-విద్య** ఇటీవల స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించిన జిల్లాస్థాయి టేబుల్ టెన్ని స్ అండర్-14 విభాగంలో నగరంలోని స్థానిక డాక్టర్ కిషోర్స్ రోషిణి రత్నం జె ఈఈ, కే25మెడికల్ ఒలింపియాడ్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు బి.సూర్యజశ్వంత్, పి.వాసవ్య, టి.చిరుహాస్, కే.వైశాంత్, టి.నవీన్‌కార్తీక్‌లు అ్యతం త ప్రతిభ కనపరిచి విజతలుగా నిలిచారు. జిల్లాస్థాయిలో విజేతలుగా నిలిచిన వీరిని అక్టోబరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. స్థానిక పాఠశాలల విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల జిఎం రామూర్తినాయుడు మాట్లాడుతు ఈ విద్యార్థులు యాక్టివిటీ టైమ్‌జోన్‌లో సరస్వతి నగర్‌లోని తమ పాఠశాలలో టేబుల్‌టెన్నీస్‌లో శిక్షణ పొందటం జరిగిందన్నారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావటం పట్ల విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు సంతోషం వ్యక్తంచేయటం జరిగిందన్నారు. అలాగే వారు జాతీయస్థాయిలో కూడా రాణించాలని వారు కోరారని తెలిపారు. అనంతరం జిఎం విద్యార్థులకు పుష్ప గుచ్ఛాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అజయ్‌సింగ్, ప్రిన్సిపాల్ మణిమాల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్.. ఎప్పుడు.. చేవూరు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేర్లతో గద్దనెక్కిన కూటమి ప్రభుత్వం 100 రోజుల మంచి పాలన అని మురిసిపోవడం సిగ్గుచేటని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆక్షేపించారు. స్థానిక ఇందిరా భవన్‌లో డిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో చేవూరు మాట్లాడుతూ గత వంద రోజులుగా కక్ష సాధింపు ధోరణులు తప్ప తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలిండర్లు ఉచితం, యువగళం, రైతు పెట్టుబడి సహాయం కింద 20 వేల రూపాయిలు ఇస్తానన్న ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టిందని విమర్శించారు. అఖిలాండకోటి పూజనీయుడు వెంకటేశ్వర స్వామి దైవప్రసాదమైన లడ్డును రోడ్డుకీడ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందని, వైసిపి తప్పుడు విధానాలు అవలంభిస్తే సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరపాలి తప్ప హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా, చంద్రబాబు పవన్ కళ్యాన్ ప్రవర్తన తీరు గర్హనీయమని అన్నారు. హిందువుల మనోభావాలు రాజకీయ కక్షతో దెబ్బతింటుంటే బిజెపి ఢిల్లీ పెద్దలు చోద్యం చేస్తున్నారని చేవూరు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉడతా వెంట్రావు యాదవ్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను తెలుగుదేశం ప్రభుత్వం గద్దనెక్కిన వెంటనే అమలు చేస్తామని చెప్పి, కనీసం సరిగ్గా సింగిల్ కూడా తీయలేని చంద్రబాబు మాయమాటలతో ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. ప్రశ్నిస్తా అని ముందుకొచ్చిన పవన్ కళ్యాణ్, నాలుగు నెలలైనా ప్రత్యేక హోదా విషయమై కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఎందుకు అడగలేదో ఆంధ్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరో పక్క విశాఖ స్టీల్ ప్లాంట్ స్థలాన్ని ఇబ్బడి ముబ్బడిగా అమ్మి వేస్తుంటే ఏమీ తెలియనట్లు నిజజీవితంలో దశావతారంలో నటించినట్లు పవన్ కళ్యాణ్ ప్రవర్తన ఉందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంలో కోట్లాడి రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు నిధులు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉడతా వెంకట్రావు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ పయాజ్, ఏటూరి శ్రీనివాసులు రెడ్డి, పిసిసి సభ్యులు బాల సుధాకర్, మోహన్ రెడ్డి, ఎల్. సురేష్ మీడియా ఇంచార్జ్ కె. సంజయ్ కుమార్ అడ్వకేట్ ల్లి కిషోర్ రెడ్డి షేక్ హుస్సేన్ భాష షేక్ అల్లావుద్దీన్ గణేష్ ఐఎన్టియుసి సుబ్బారావు, దొంతాల మోహన్ వై. మల్లికార్జున రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాజా, అరవ దాస్ డాక్టర్ ప్రసాద్, యుగంధర్, సేవాదళ్ సుజాత, మంజుల, ఆదినారాయణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి యోగ, షేక్ నజీర్, షేక్ సమీర్, సయ్యద్ షాన్వాజ్, షేక్ హనీవ్, నాగిరెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.